# ఆదిలాబాద్ సూర్య

తెలుగు దినపత్రిక

సూర్య 18వ వసంతంలోకి...

www.suryaa.com

శుక్రవారం 11 ఏప్రిల్ 2025 పేజీలు 07

★మంచిర్యాల ★ నిర్మల్ ★కొమురం భీం ఆసిఫాబాద్




నార్నూర్ మండలం నడ్డం గూడ గ్రామంలో గురువారం (సిఎస్‌సి.) కామన్ సర్వీస్ సెంటర్‌ను ప్రారంభించిన జిల్లా పాలనాధికారి రాజర్షి షా



## వరిధాన్యం కొనుగోలు కొరకు పూర్తి స్థాయిలో ఏర్పాట్లు

**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



మంచిర్యాల ప్రతినిధి,ఏప్రిల్ 10, సూర్య మేజర్ న్యూస్

రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో వరిధాన్యం కొనుగోలు కొరకు పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి బ్రహ్మారావు, జిల్లా మేనేజర్ శ్రీకళ, అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో 321 వరిధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. నిబంధనల ప్రకారం రైతుల వద్ద నుండి నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేసి ప్రభుత్వం నిర్ణయించిన కనీస మద్దతు ధర చెల్లించడం జరుగుతుందని తెలిపారు. గ్రేడ్ ఎ రకం ధాన్యానికి 2 వేల 320 రూపాయలు, సాధారణ రకానికి 2 వేల 300 రూపాయలుగా మద్దతు ధర నిర్ణయించడం జరిగిందని, సన్న బియ్యం పండించిన రైతులకు మద్దతు ధరతో పాటు క్వింటాల్ కు 500 రూపాయల చొప్పున బోనస్ అందించడం జరుగుతుందని, ఈ క్రమంలో ధాన్యం కొనుగోలు సమయంలో నిబంధనలు తప్పనిసరిగా పాటించేలా రైతులకు అవగాహన నిర్వహించడం

మిగితా.. 3లో

# అందరికీ అందని ఉపాధి

**- పని చోట సౌకర్యాలు లేక కూలీల అవస్థలు**

**- అందరికి పని కల్పించడంలో అధికారుల విఫలం**

జన్నారం, ఏప్రిల్ 10, సూర్య మేజర్ న్యూస్ :

నిరుపేద కూలీలకు ఎంతో కొంత అర్థికంగా అండగా ఉండాలనే



ఉద్దేశంతో అప్పటి యుపీఏ ప్రభుత్వం 2005 లో మహాత్మగాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని ప్రవేశపెట్టి అర్హులైన ప్రతి ఒక్కరికి వంద రోజుల పని కల్పించింది. ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఈ పథకం కూలీలకు పూర్తిస్థాయిలో న్యాయం చేయడంలో అధికారుల నిర్లక్ష్యం వల్ల విఫలమవుతుంది. జన్నారం మండలంలోని 29 గ్రామపంచాయితీలకు గాను 8560 జాబ్ కార్డులుండగా ఈ సంవత్సరం 12978 కూలీలు పనిచేస్తున్నారు. ( మిగితా...2లో )



## ఉపాధి హామీ కూలీలకు 100 రోజుల పని కల్పించాలి

**జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే**

ఆసిఫాబాద్ ప్రతినిధి,ఏప్రిల్ 10,సూర్య మేజర్ న్యూస్ :

జిల్లాలో కొనసాగుతున్న అభివృద్ధి పనులలో భాగంగా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద ఉపాధి కూలీలకు 100 రోజుల పని కల్పించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. గురువారం జిల్లాలోని కాగజ్ నగర్ మండలం కోయవాగు గ్రామపంచాయతీలో ఉపాధి హామీ పథకం క్రింద జరుగుతున్న అభివృద్ధి ఫారం పాండ్ పనులను జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారావు తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం జిల్లాలో ప్రజల సంక్షేమం కోసం అభివృద్ధి పనులను చేపట్టడం జరిగిందని, ఇందులో భాగంగా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద కొనసాగుతున్న పనులలో ఉపాధి కూలీలకు 100 రోజుల పని కల్పించాలని తెలిపారు. వేసవికాలం దృష్ట్యా అధిక ఉష్ణోగ్రత సమయంలో ఉదయం, సాయంత్రం వేళలలో పనులు చేపట్టాలని, పని ప్రదేశాలలో ఉపాధి కూలీలకు త్రాగునీరు, నీడ, ఓ. ఆర్. ఎస్. ప్యాకెట్లు సౌకర్యాలు కల్పించాలని, అత్యవసర వైద్యసేవల నిమిత్తం ప్రథమ చికిత్స కిట్లను అందుబాటులో ఉంచాలని తెలిపారు.

మిగితా..2లో

# గ్రామీణ ప్రాంతాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా

**ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో (పిహెచ్‌సి) అవసరమైన సౌకర్యాలను కల్పించాలి**



నిర్మల్,సూర్య మేజర్ న్యూస్

గ్రామీణ ప్రాంతాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో (పిహెచ్‌సి) అవసరమైన సౌకర్యాలను కల్పించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో మౌలిక సదుపాయాలను మెరుగుపరిచేందుకు సంబంధిత అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. మండలాల వారీగా పీహెచ్‌సిలలో వసతులు, మరమ్మత్తులు,ఇతర సామాగ్రికి సంబంధించిన వివరాలను వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేలా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో అవసరమైన మౌలిక వసతులు కల్పించేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రతి పిఎచ్‌సిలో పరిశుభ్రత ఉండాలని, వైద్య సిబ్బంది సమయపాలన పాటించి విధులు నిర్వహించాలని సూచించారు. ప్రస్తుతం ఉన్న సదుపాయాలను సమీక్షించి అవసరమైన మరమ్మతులు చేయాలని ఆయా శాఖాధికారులను ఆదేశించారు. అత్యవసర వైద్య సేవలు, ప్రసూతి సంభందిత సౌకర్యాలు అందుబాటులో ఉంచేందుకు ప్రణాళిక రూపొందించాలని సూచించారు. లైటింగ్, త్రాగునీరు, పెయింటింగ్, ఫ్యాన్లు, వర్షాకాలంలో రూఫ్ లీకేజీ, మరమ్మత్తులు, మరుగుదొడ్లు, తదితర అవసరమగు సదుపాయాల వివరాలను లిఖితపూర్వకంగా అందజేయాలన్నారు. వైద్య చికిత్సల సమయంలో రోగులను అసౌకర్యానికి గురికాకుండా తక్షణం అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. పిహెచ్‌సి ల్లో మౌలిక సదుపాయాలను కల్పించేందుకు విశ్రాంత ఉద్యోగులు ముందుకు రావాలని కోరారు. ఈ సమావేశంలో డిఎంహెచ్వో రాజేందర్, ఈఈ పీఆర్ శంకరయ్య,పంచాయితీ రాజ్ ఇంజనీరింగ్, వైద్య శాఖల అధికారులు,రిటైర్డ్ ఉద్యోగుల సంక్షేమ సంఘ ప్రతినిధులు ఎం.సి లింగన్న, తదితరులు పాల్గొన్నారు.

## వేసవిలో త్రాగునీటి సమస్యలు లేకుండా ముందస్తు చర్యలు

**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



మంచిర్యాల,ఏప్రిల్ 10, సూర్య మేజర్ న్యూస్ :

వేసవిలో జిల్లాలో ప్రజలకు ఎలాంటి త్రాగునీటి సమస్యలు లేకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని చున్నంబట్టివాడ, నస్పూర్లోని 23వ వార్డు, శ్రీరాంపూర్, అర్కె-6, శ్రీరాంపూర్ బస్టాండ్, సీతారాంపల్లి ప్రాంతాలలో కొనసాగుతున్న అమృత్ 2.0 నిర్మాణ పనులను మంచిర్యాల నగర పాలక సంస్థ కమీషనర్ శివాజీతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వేసవికాలంలో జిల్లాలోని ప్రజలకు ఎలాంటి త్రాగునీటి సమస్యలు లేకుండా కార్యచరణ ప్రకారంగా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని తెలిపారు. మిషన్ భగీరథ పథకంలో నల్లా కనెక్షన్ల ద్వారా ప్రతి ఇంటికి శుద్ధజలం అందించడం జరుగుతుందని, మిషన్ భగీరథ వధకం అందుబాటులో లేని ప్రాంతాలలో నీటి ట్యాంకర్లు, ఇతర ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా త్రాగునీటిని సరఫరా చేసేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ( మిగితా...2లో )

**పోషణ్ అభియాన్ పోషణ పక్షం**

## కార్యక్రమాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా

ఆదిలాబాద్,సూర్య మేజర్ న్యూస్

వెయ్యి రోజుల పోషణ్ అభియాన్ పోషణ పక్షం 2025లో భాగంగా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆద్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమంలో గురువారం నార్నూర్ మండలం నడ్డం గూడా




గ్రామం మినీ అంగన్వాడి కేంద్రం లో ఏర్పాటు చేసిన పోషణ పక్షంలో రక్తహీనత, హ్యాండ్ వాష్ టాపిక్స్ పై ప్రజలకు అవగాహన కల్పించారు. అంతకుముందు పోషణ పక్షం కార్యక్రమంను జ్యోతి ప్రజ్వలన గావించి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి సంపూర్ణ పోషకాహారం అందించే దిశగా పోషణ పక్షం 2025 పోషన్ అభియాన్ కార్యక్రమాన్ని ఏప్రిల్ 08నుంచి 22 వరకు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ( మిగితా..3లో )

# పోషణ పక్షం కార్యక్రమాన్ని జిల్లాలో విజయవంతం చేయాలి

## - జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే





**ఆసిఫాబాద్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :** జిల్లాలో ఈ నెల 22వ తేదీ వరకు జరుగుతున్న పోషణ పక్షం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా మహిళా,శిశు, వయోవృద్ధుల, దివ్యాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పోషణ పక్షంపై ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా సంక్షేమ శాఖ అధికారి ఆడెపు భాస్కర్‌తో కలిసి హాజరై ఐసిడిఎస్ సి డిపిలు,సూపర్వైజర్లు,పంచాయితీ కార్యదర్శులు, మెప్మా అధికారులు, యునిసెఫ్ ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఈనెల 8వ తేదీ నుండి 22వ తేదీ వరకు 15 రోజుల పాటు అంగన్ వాడి కేంద్రాలలో కొనసాగుతున్న పోషణ పక్షం కార్యక్రమాన్ని అధికారులు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని, ప్రణాళికాబద్ధంగా కార్యక్రమాన్ని నిర్వహించాలని తెలిపారు. మహిళ గర్భం దాల్చిన రోజు నుండి బిడ్డకు 2 సంవత్సరాల వయసు ఉండే వరకు గడిచే దశ బిడ్డ భవిష్యత్తును నిర్ణయిస్తుందని తెలిపారు. క్రమం తప్పకుండా అంగన్వాడీ కేంద్రాలలో కార్యక్రమాలు చేపట్టాలని, బాలింతలు, గర్భిణీ స్త్రీలు, చిన్నపిల్లలు రక్తహీనతతో బాధపడుతున్నారు వారిని గుర్తించి వారికి సకాలంలో పౌష్టిక ఆహారం, అవసరమైన మందులు అందించి వారి ఆరోగ్య స్థితిగతులలో వృద్ధి తీసుకురావాలని తెలిపారు. గర్భిణులు ప్రతినెలా బరువు పరిశీలించుకోవాలని, సమయానుసారంగా అవసరమైన పరీక్షలు నిర్వహించుకోవాలని తెలిపారు. పిల్లలలో మానసిక, శారీరక ఎదుగుదలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, పిల్లల బరువు, ఎత్తు, చుట్టుకొలతలు పరిశీలించి ఎదుగుదల లోపం ఉన్న పిల్లలను గుర్తించి సకాలంలో పౌష్టిక ఆహారం, మందులు అందించి సాధారణ స్థితికి తీసుకురావాలని తెలిపారు. ప్రాజెక్టు అధికారులు, సూపర్ వైజర్లు ప్రతి అంగన్వాడీ కేంద్రంలో కార్యక్రమాలు చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని,పంచాయతీ కార్యదర్శులు,ఆరోగ్య కార్యకర్తలు, ఆశ కార్యకర్తల సహకారంతో పోషణ పక్షం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు. ప్రభుత్వం అంగన్వాడి కేంద్రాలలో మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటుందని,ఈ క్రమంలో అంగన్వాడీల ద్వారా మహిళలు,పిల్లల సంక్షేమానికి కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో డివిజనల్ పంచాయతీ అధికారి ఉమర్ హుస్సేన్, మెప్మా పి.డి.మోతీరామ్, ఐ సి డి ఎస్ ప్రాజెక్టు అధికారులు, సూపర్ వైజర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### ఉపాధి హామీ కూలీలకు 100 రోజుల పని కల్పించాలి

### - జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

మొదటి పేజీ తరువాయి...

ఉపాధి కూలీలకు వేతన చెల్లింపులు సకాలంలో చేయాలని అధికారులకు సూచించారు. నిరుద్యోగ యువతకు ఆర్థిక చేయూత అందించి ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా అవకాశం కల్పించడం జరిగిందని, జిల్లాలోని అర్హత గల అభ్యర్థులు ఈ నెల 14వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. మండల కేంద్రాలలోని ప్రజాపాలన సేవా కేంద్రాలలో దరఖాస్తు చేసుకుని ప్రభుత్వం అందించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అనంతరం చింతగూడ గ్రామపంచాయతీలో నిర్వహిస్తున్న నర్సరీ పనులను పరిశీలించారు. వేసవికాలం అయినందున సకాలంలో మొక్కలకు నీటిని అందించి సంరక్షణ చర్యలు తీసుకోవాలని నిర్వాహకులకు సూచించారు.ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి రమేష్, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



### పోషన్ పఖ్వాడా (పోషణ పక్షం) పోస్టర్లను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్,10ఏప్రిల్,సూర్య మేజర్ న్యూస్**

పోషన్ పఖ్వాడా (పోషణ పక్షం) పోస్టర్లను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.చిన్నారులు, గర్భిణిలలో రక్త హీనత ను నియంత్రించేందుకు పోషకాహారంపై విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.బుధవారం సాయంత్రం కలెక్టర్ కార్యాలయంలోని తన చాంబర్లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ తో కలిసి పోషన్ పఖ్వాడా (పోషణ పక్షం) కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈనెల 8 నుంచి 22 వరకు జిల్లాలో పోషన్ పఖ్వాడా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. చిన్నారులు, గర్భిణీలు, బాలింతలకు పోషకాహార లోపంపై విస్తృత అవగాహనా కలిగేలా ప్రతి అంగన్వాడి కేంద్రాలలో ఈ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లను ప్రదర్శించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సిడిపిఓ నాగమణి, ఏసిడిపిఓ నాగలక్ష్మి, జిల్లా ఆసుపత్రి పర్యవేక్షకులు గోపాల్ సింగ్, ఎం.సి.ఎచ్ వైద్యులు సరోజ, జిల్లా సమన్వయకర్త నిరంజన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.




### సిర్పూర్ నియోజకవర్గం తుమ్మిడి హెట్టి వద్దనే ప్రాణహిత ప్రాజెక్టు కట్టాలని మంత్రికి వినతి

**కాగజ్నగర్, సూర్య మేజర్ న్యూస్**

కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ నియోజకవర్గంలోని కౌటాల మండలంలోని తుమ్మిడిహెట్టి గ్రామం వద్దనే ప్రాణహిత ప్రాజెక్టు నిర్మించాలి అనిమంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని కోరిన ఎమ్మెల్సీ కోదండరాం, సిర్పూర్ శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు.గురువారం హైదరాబాద్ నగరంలోని జలసౌధ భవనంలో రాష్ట్ర సాగునీరు మరియు సివిల్ సప్లై శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ని కలిసిన ఎమ్మెల్సీ కోదండరాం, సిర్పూర్ శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు ,తెలంగాణ జలసాధన సమితి అధ్యక్షులు నైనాల గోవర్ధన్. ఈ సందర్భంగా తుమ్మిడిహెట్టి వద్దనే ప్రాణహిత ప్రాజెక్టు నిర్మించాలని, తద్వారా తూర్పు ఆదిలాబాద్ జిల్లాలోని 5 నియోజకవర్గాలకు సాగునీరు అందుతుందని, అలాగే మిగతా జిల్లాలతో పాటు హైదరాబాద్ నగరానికి నీరు సరఫరా చేయడం సాధ్యమవుతుందని తెలిపారు.సానుకూలంగా స్పందించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి త్వరలోనే ఆ ప్రాజెక్టు పనులు ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు.ఈ సమావేశంలో మంచిర్యాల మాజీ మున్సిపల్ చైర్మన్ కేవీ ప్రతాప్ కూడా పాల్గొన్నారు.



# అందరికీ అందని ఉపాధి....

## - పని చోట సౌకర్యాలు లేక కూలీల అవస్థలు

## - అందరికి పని కల్పించడంలో అధికారుల విఫలం

మొదటి పేజీ తరువాయి...

ఇప్పటి వరకు 278996 పని దినాలు కల్పించారు. అయితే పని చేసిన చోట ఖచ్చితంగా నీడ (టెంట్), తాగు నీటి సౌకర్యం, వడ దెబ్బ తగలకుండా ఉండటానికి ప్రథమ చికిత్స బాక్స్ ఉంచాలనే ప్రభుత్వం నిబంధన ఉంది. వీటిని మండలంలో కూలీలు పని చేసే చోట ఎక్కడ కల్పించిన దాఖలాలు లేవు. రికార్డుల్లో మాత్రం సౌకర్యాలు కల్పిస్తున్నట్లు



రాసుకుంటున్నట్లు సమాచారం. కూలీల కనిస వేతనం రూ.300 ఉంటే కనిసం రూ.120 కూడా రావడం లేదని కూలీలు వాపోతున్నారు. పని చేసిన చోట ఎదైన ప్రమాదం జరిగితే అక్కడ ఉన్న ఫీల్డ్ అసిస్టెంట్ లేదా మేట్ సంబందిత కూలీని ఆసుపత్రికి తరలించవలసి ఉంటుంది. ఇది ఎక్కడ పాటించడం లేదు. పని చేసేటప్పుడే ఎదైన జరిగితే తోటి కూలీలే ఆసుపత్రికి తీసుకెళ్తున్నారు. కూలీలు పని చేసిన వారం రోజుల తర్వాత పని వేతనం రావలసి ఉండగా పని చేసినప్పటికీ నెలల తరబడి వేతనం రావడం లేదని కూలీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండు టెండలో పని చేస్తున్న కనీస సౌకర్యాలు కల్పించడం లేదని కూలీల నుండి విమర్శలు వినిపిస్తున్నాయి. 29 గ్రామ పంచాయితీలకు గాను కొంత మందికి మాత్రమే పని కల్పిస్తున్నారని, పూర్తి స్థాయిలో నిరుపేదలకు పని కల్పించడంలో ఈజీఎస్ అధికారులు విఫలమవుతున్నారని ప్రజల నుండి ఆరోపణలున్నాయి. అర్హులైన కూలీలకు పని కల్పించకుండా కొంత మంది ఇంటి వద్దనే ఉంటున్న వారిని పని చేసినట్లు మస్టర్లలో నమోదు చేస్తూ అధికారులు వారి వద్ద నుండి సగం డబ్బులు తీసుకుంటూ చేతి వాటం ప్రదర్శిస్తున్నట్లు మండలంలో ప్రచారం జరుగుతుంది.

**ఈ విషయమై ఈజీఎస్ ఏపీవో రవిందర్ ను సూర్య మేజర్ న్యూస్ సంప్రదించగా మండలంలో అర్హులైన కూలీలందరికి పని కల్పిస్తున్నామని, పనుల్లో ఎక్కడ కూడా నిర్లక్ష్యం వహించడం లేదని, పని చోట వసతులు కల్పిస్తామని తెలిపారు.**

## వేసవిలో త్రాగునీటి సమస్యలు లేకుండా ముందస్తు చర్యలు- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

మొదటి పేజీ తరువాయి...

మోటార్లు, నీటి ట్యాంకుల మరమ్మత్తులు, పైప్లైన్ లీకేజీ సమస్యలపై యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టి తక్షణమే పరిష్కరించి నీటి



సరఫరాను పునఃరుద్ధరించాలని తెలిపారు. అమృత్ 2.0లో భాగంగా నీటి ట్యాంక్లు, మోటార్లు, పైప్లైన్ల పనులను వేగవంతం చేయాలని తెలిపారు. మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మంజూరైన సి.సి. రహదారులు, మురుగు కాలువల నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. అనంతరం మంచిర్యాల పట్టణంలోని కాలేజ్ రోడ్డులో గల హాప్రస్థానంను సందర్శించి సౌకర్యాలు, కొనసాగుతున్న పనులను పరిశీలించారు. పనులను తక్షణమే పూర్తి చేసి, మహాప్రస్థానానికి వచ్చే వారికి ఎలాంటి అసౌకర్యం కలుగకుండా నీరు, విద్యుత్, ఇతర ఏర్పాట్లు చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### సీసీ రోడ్డు పనులు ప్రారంభం

**వాంకిడి ఏప్రిల్ 10,సూర్య మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని లక్ష్మీనగర్లో పాధి హామీ నిధుల నుంచి రూ.5 లక్షలతో మంజూరైన సీసీ రోడ్డు పనులను గురువారం కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రారంభించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గుర్నులె నారాయణ మాట్లాడుతూ సీసీ రహదారులతో గ్రామాల్లో కొత్త శోభ సంచరించుకుంటుందని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలతో అన్నీ వర్గాల అభివృద్ధికి కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు దుర్గం ప్రశాంత్. నాయకులు జబోరె గణేష్, చునార్కార్ విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## వేసవిలో చలివేంద్రాల నిర్వహణ సామాజిక బాధ్యత - ఎఎస్పీ చిత్తరంజన్

**రెబ్బెన, ఏప్రిల్ 10,సూర్య మేజర్ న్యూస్ :**

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన మండల కేంద్రంలో బస్ స్టేషన్ వద్ద పోలీస్ శాఖ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేసి బాటసారుల దాహార్తిని తీర్చటం అనేది ఒక సామాజిక బాధ్యత గా రెబ్బెన పోలీస్ వారిని ఎఎస్పీ చిత్తరంజన్ కొనియాడారు.పోలీస్ పర్యవేక్షణలో ఏర్పాటు చేసిన ఈ చలివేంద్రాన్ని ఎఎస్పీ చిత్తరంజన్ ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు ఈ కార్యక్రమంలో రెబ్బెన సర్కిల్ ఇన్స్పెక్టర్ స్వామి, ఎస్ఐ చంద్రశేఖర్, స్థానిక ప్రజాప్రతినిధులు చిరువ్యాపారులు, పలు పార్టీల రాజకీయ నాయకులు పాల్గొన్నారు.



## పోషణ్ అభియాన్ పోషణ పక్షం కార్యక్రమాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా

మొదటి పేజీ తరువాయి..



అంగన్వాడి చిన్నారులు భోజనం చేసే సమయంలో చేతులు ఎలా శుభ్రం చేసుకోవాలో అవగాహన కల్పించారు. అలాగే రక్తహీనతతో బాధపడకుండా సరైన ఔస్తికాహతం తీసుకోవాలని,అంగన్వాడి కేంద్రాలలో ఇచ్చే బాలమృతం, పౌష్టికాహారం , మధ్యహ్నాం భోజనంతో పాటు కోడిగుడ్డును ఐరన్ ఫోలిక్ మాత్రలను తప్పనిసరిగా గర్భిణీ స్త్రీలు,బాలింతలు,విద్యార్థులు తీసుకోవాలని , రక్తహీనత నుండి బయటపడాలని అన్నారు. నార్మల్ డెలివరీ అయ్యేలాగా వైద్య సిబ్బంది అవగాహన కల్పించాలని ప్రభుత్వ ఆసుపత్రిలోనే ప్రసవాలు జరగాలని అన్నారు. పోషణ్ సాంకేతికత సంప్రదాయాల సమ్మేళనంతో పిల్లలు మహిళలకు ఆరోగ్యకరమైన, పోషకాహారాన్ని అందించే లక్ష్యంతో పోషణ లోపం ఏ ఊరిలో కనిపించకుండా చేసి, సరైన పోషణతో ఆరోగ్య తెలంగాణగా తీర్చిదిద్దేలా అందరూ సమిష్టిగా కృషి చేయాలని అన్నారు. అంగన్ వాడి, సూపర్ వైజర్లు ప్రతి ఇంటింటికి తిరిగి సామ్-మామ్ పిల్లలను గుర్తించి వారికి మెరుగైన చికిత్స అందేలా చూడడంతో పాటు తల్లిపాల, న్యూట్రిషన్ ఫుడ్ పై అవగాహన కల్పించాలన్నారు. జిల్లాను అనీమియా ముక్త్ గా తీర్చిదిద్దేలా ప్రతి జిల్లాలోని రెసిడెన్షియల్ పాఠశాలలో అనిమియా పరీక్షలు నిర్వహించాలన్నారు. జిల్లాలోని అన్ని గ్రామాల్లో ఆరోగ్యకరమైన జీవనశైలిని అందించేలా యోగా, వ్యాయామం వంటి కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు.ఏప్రిల్ 14 న నిర్వహించే వివెచ్ఎస్ఎన్డి.ని విజయవంతంగా నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిడబ్ల్యూఓ.,ఎఫ్ఏసి. మిల్కా,తహసిల్దార్,ఎంపిడిఓ, ఎంపిఓ., అంగన్వాడి టీచర్లు ,సంబంధిత అధికారులు, ఐసీడీఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వరిధాన్యం కొనుగోలు కొరకు పూర్తి స్థాయిలో ఏర్పాట్లు - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

మొదటి పేజీ తరువాయి..

నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో ఈసారి 3 లక్షల 41 వేల 795 మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వచ్చే అవకాశం ఉందని, స్థానిక అవసరాలు, విత్తనాలు, రైస్ మిల్లర్ల కొనుగోలు పోను పౌర సరఫరాల సంస్థ ద్వారా 3 లక్షల 31 వేల 396 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసే అవకాశం ఉంటుందని తెలిపారు. కొనుగోలు కేంద్రాల ఏర్పాటులో మహిళా స్వయం సహాయక సంఘాలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని, ఐ.కె.పి. సంఘాల ద్వారా 194, మెప్మా ద్వారా 6. కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడంతో పాటు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు 121 కొనుగోలు కేంద్రాలను కేటాయించడం జరిగిందని తెలిపారు. ధాన్యం కొనుగోలులో 82 లక్షల 98 వేల 375 గోనె సంచులు అవసరం కాగా ప్రస్తుతం అవసరం మేరకు అందుబాటులో ఉన్నాయని, మిగిలినవి త్వరలో సమకూర్చడం జరుగుతుందని తెలిపారు. కొనుగోలు కేంద్రాలో ప్యాడీ క్లీనర్లు, తూకం యంత్రాలు, హస్ట్ రిమూవర్లు ఇతర పరికరాలు అందుబాటులో ఉంటాయని, రైతులు నిబంధల మేరకు తప్ప,తాలు,మట్టిగడ్డలు లేని నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తరలించాలని తెలిపారు. కొనుగోలు చేసి రైతుల వివరాలు ట్యాబ్లో నమోదు చేసి 48 గంటలలోగా సంబంధిత రైతుల ఖాతాలలో నగదు జమ అయ్యేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మండలాలలో మండల ప్రత్యేక అధికారులు తహశిల్దార్లు, జిల్లా స్థాయిలో అధికారులకు విధులు కేటాయించడం జరిగిందని, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు ధాన్యం కొనుగోలు ప్రక్రియలో అలసత్వం, నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం తెల్లరేషన్ కార్డు కలిగిన అర్హులైన లబ్దిదారులకు పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో చౌకధరల దుకాణాల ద్వారా సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో 2 లక్షల19వేల106 రేషన్ కార్డులు ఉన్నాయని.4 వేల 143 మెట్రిక్ టన్నుల ధాన్యం పంపిణీ కొరకు కేటాయించగా ఇప్పటి వరకు 82.05 శాతంతో 3 వేల 400 మెట్రిక్ టన్నుల ధాన్యం పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేస్తున్న సన్నబియ్యం ప్రక్క దారి పట్టకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, సన్నబియ్యంను విక్రయించడం, కొనుగోలు చేయడం చేయరాదని, రేషన్ కార్డులు వారికి వచ్చిన సన్నబియ్యంను విక్రయించినట్లయితే సంబంధిత రేషన్కార్డు రద్దు చేయడమే కాకుండా తెలంగాణ ప్రజాపంపిణీ వ్యవస్థ (నియంత్రణ) ఉత్తర్వుల ప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. రేషన్ డీలర్లు తమ పరిధిలోని అర్హులైన రేషన్ కార్డులకు సన్నబియ్యం పంపిణీ చేయకుండా అక్రమాలకు పాల్పడితే వారి లైసెన్స్ రద్దు చేయడమే కాకుండా వారిపై క్రిమినల్ చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో నకిలీ పత్తి విత్తనాలపై సంబంధిత శాఖల సమన్వయంతో కట్టుదిట్టమైన నిఘా ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. నకిలీ పత్తి విత్తనాలు విక్రయించిన, వినియోగించిన వారిపై చట్ట రీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, నకిలీ విత్తనాల రవాణాను నియంత్రించేందుకు సరిహద్దులలోని చెక్పోస్టుల వద్ద విస్తృత తనిఖీలు చేయడం జరుగుతుందని తెలిపారు, జిల్లాలో నకిలీ విత్తనాల విక్రయాలను అరికట్టేందుకు టాస్క్ఫోర్స్ కమిటీ ఏర్పాటు చేసి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## జిల్లాలో పోషణ పక్షం కార్యక్రమాన్ని పకడ్బంధీగా నిర్వహించాలి - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల,ఏప్రిల్10,సూర్య మేజర్ న్యూస్ :**

జిల్లా మహిళ, శిశు, వయోవృద్ధులు, దివ్యాంగుల సంక్షేమ శాఖ అధ్వర్యంలో ఈ నెల 22వ తేదీ వరకు జరుగుతున్న పోషణ పక్షం కార్యక్రమాన్ని పకడ్బంధీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో ఇన్చార్జ్ జిల్లా సంక్షేమశాఖ అధికారి నీరటి రాజేశ్వరి, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి పురుషోత్తం నాయక్, షెడ్యూల్డ్ కులముల



అభివృద్ధి అధికారి పోటు రవీందర్రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్రావులతో కలిసి సి.డి.పి.ఓ.లు,సమన్వయకర్తలు, సహాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఈ నెల 8వ తేదీ నుండి




22వ తేదీ వరకు 15 రోజుల పాటు అంగన్వాడి కేంద్రాలలో కొనసాగుతున్న పోషణ పక్షం కార్యక్రమాన్ని అధికారులు సమన్వయంతో పని చేసి విజయవంతం చేయాలని తెలిపారు. మహిళ గర్భం దాల్చిన రోజు నుండి బిడ్డకు 2 సంవత్సరాల వయసు వచ్చే వరకు గడిచే బిడ్డ ఎదుగుదులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. పోషణ్ ట్రాకర్ యాప్ వినియోగం, పోషకాహార లోపాన్ని నివారించడం,పిల్లలలో ఊబకాయాన్ని అరికట్టేందుకు ఆరోగ్యకరమైన జీవశైలిని రూపొందించడంపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. గర్భిణులు ప్రతినెలా బరువు పరిశీలించుకోవాలని, సమయానుసారంగా అవసరమైన పరీక్షలు నిర్వహించుకోవాలని తెలిపారు, పిల్లలలో మానసిక, శారీరక ఎదుగుదలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని,పిల్లల బరువు,ఎత్తు,చుట్టుకొలతలు పరిశీలించి ఎదుగుదల లోపం ఉన్న పిల్లలను గుర్తించి సకాలంలో పౌష్టిక ఆహారం, మందులు అందించి సాధారణ స్థితికి తీసుకురావాలని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలకు విద్యుత్ కనెక్షన్ కొరకు సంబంధిత కేంద్రం అంగన్వాడీ టీచర్ గుర్తింపు కార్డు అందించాలని తెలిపారు. ప్రాజెక్టు అధికారులు, సూపర్ వైజర్లు ప్రతి అంగవ్వాడీ కేంద్రంలో కార్యక్రమాలు చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని,పంచాయతీ కార్యదర్శుల అధ్వర్యంలో పిల్లల ఎదుగుదలను పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం అంగన్వాడి కేంద్రాలలో మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటుందని, ఈ క్రమంలో అంగన్వాడీల ద్వారా మహిళలు, పిల్లల సంక్షేమానికి కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సి.డి.పి.ఓ.లు విజయలక్ష్మి,రేష్మ,మనోరమ,జిల్లా సమన్వయకర్త రజిత,ప్రాజెక్టు సహాయకురాలు శ్యామల సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి - జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**ఆసిఫాబాద్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**



ప్రభుత్వ ఆసుపత్రులు, ఆరోగ్య కేంద్రాలకు వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, విధుల పట్ల నిర్లక్ష్యం వహించే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సీతారాం తో జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సామాజిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు, ఆయుష్ వైద్యులు, ప్రధానమంత్రి జన్ మన్ వైద్య సిబ్బంది, సూపర్ వైజర్లతో వైద్య ఆరోగ్య సేవలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని మారుమూల గిరిజన ప్రాంతాలు, పి వి టి జి ప్రాంతాలలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సామాజిక ఆరోగ్య కేంద్రాల వైద్య సిబ్బంది పర్యటించి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి ప్రజలకు వైద్య సేవలు అందించే దిశగా చర్యలు తీసుకోవాలని, జిల్లాలో వైద్య ఆరోగ్యశాఖలో పూర్తి స్థాయిలో వైద్యులు, సిబ్బంది ఉన్నారని, ఎలాంటి కొరత లేదని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల ప్రజలకు సత్వర చికిత్స అందించినప్పుడే పూర్తి స్థాయిలో వైద్య సేవలు అందించినట్లుగా భావించడం జరుగుతుందని తెలిపారు. వైద్య ఆరోగ్యశాఖ పరిధిలోని వైద్యులు, సిబ్బంది సమన్వయంతో పని చేయాలని, సమయపాలన పాటిస్తూ విధుల పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించాలని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో సిబ్బంది అధికంగా ఉన్నట్లయితే సిబ్బంది కొరత ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో సర్దుబాటు చేయాలని తెలిపారు. వేసవికాలం దృష్ట్యా వడదెబ్బ బాధితులకు తక్షణమే వైద్య సేవలు అందించాలని, వడ దెబ్బకు గురికాకుండా పాటించవలసిన జాగ్రత్తలను ప్రజలకు వివరించాలని తెలిపారు. ఆరోగ్య, ఆశ కార్యకర్తలు, పంచాయితీ కార్యదర్శుల వద్ద ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని తెలిపారు. ప్రధానమంత్రి జన్ మన్ పథకం క్రింద విధులు నిర్వహించే వైద్యులు, సిబ్బంది గ్రామీణ ప్రాంతాలు, పి వి టి జి లు నివసించే ప్రాంతాలకు వెళ్లి వైద్య సేవలు అందించాలని తెలిపారు. విధుల పట్ల అలసత్వం, నిర్లక్ష్యం వహించే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సామాజిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, సూపర్ వైజర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# పట్టణ ప్రజలకు ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చూడాలి

## .. జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్



**ఆదిలాబాద్, సూర్య మేజర్ న్యూస్:** పోలీసు కార్యాలయంలో ట్రాఫిక్ సిబ్బందితో గురువారం జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పట్టణంలో ఎలాంటి ట్రాఫిక్ సమస్యలు ఎత్తకుండా ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చూడాలని తెలిపారు. విధులు నిర్వర్తించే క్రమంలో బాడీ ఆన్ కెమెరా లను ధరించి డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించాలని సూచించారు. ప్రస్తుత ఎండాకాలం దృష్ట్యా ట్రాఫిక్ సిబ్బంది మండుటెండలో విధులు నిర్వర్తిస్తున్న కారణంగా వారికి ఎండ తీవ్రతను తట్టుకునేలా మంచి నాణ్యతతో కూడిన బ్రాండెడ్ కంటి అద్దాలను అందజేశారు. సిబ్బంది కి ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఎండలలో కళ్ళకు రక్షణగా ఈ కంటి అద్దాలు ఉపయోగపడతాయని తెలిపారు.ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది ప్రతి ఒక్కరికి ఈ అద్దాలను అందజేయాలని సూచించారు.ఈ కంటి అద్దాలు అతినీలలోహిత కిరణాల వలన జబ్బులు వచ్చి అనారోగ్యానికి గురి కాకుండా కాపాడతాయని తెలిపారు. ట్రాఫిక్ సిబ్బంది ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ విధులను నిర్వర్తించాలని సూచించారు. ట్రాఫిక్ విధులు నిర్వర్తించే క్రమంలో ప్రజలు దురుసుగా ప్రవర్తించిన ఎడల వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి, ట్రాఫిక్ సీఐ ప్రణయ్ కుమార్, ఎస్ఐ మహేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## డంపింగ్ యార్డు తరలింపు పై ఎమ్మెల్యే
# స్పందించకపోవడం శోచనీయం
### - బీజేపీ నాయకులు రఘునాథ్ వెరబెల్లి.

**మంచిర్యాల టౌన్, ఏప్రిల్ 10,సూర్య మేజర్ న్యూస్:** ఎన్నికలు సమయం లో డంపింగ్ యార్డు తరలిస్తామని హామీ ఇచ్చి 15 నెలలు అయిన డంపింగ్ యార్డు తరలింపు పై ఎమ్మెల్యే ప్రేమ సాగర్



రావు స్పందించకపోవడం శోచనీయం అని బీజేపీ నాయకులు రఘునాథ్ వెరబెల్లి అన్నారు.బీజేపీ స్థాపన దివస్ సందర్భంగా గురువారం మంచిర్యాల పట్టణం అందాలమ్మ కాలనీలో పట్టణ అధ్యక్షులు అమిరిశెట్టి రాజ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన బస్తీ ఛలో కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బీజేపీ సీనియర్ నాయకులు రఘునాథ్ వెరబెల్లి పాలుగొన్నారు. రఘునాథ్ మాట్లాడుతూ డంపింగ్ యార్డు వలన ఎన్నో ఏండ్ల నుండి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రభుత్వం పట్టిటించుకోక పోవడంతో స్థానిక ప్రజలు,చిన్న పిల్లలు తీవ్ర ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారు అన్నరు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో అధికారంలోకి వచ్చిన 15 రోజుల్లో డంపింగ్ యార్డు తరలిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి 15 నెలలు అయినా ఇప్పటికి ఈ సమస్య పై ఎలాంటి స్పందన లేదు అన్నారు.ఈ డంపింగ్ యార్డు ను ఇక్కడి నుండి వెంటనే తరలించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ గాజుల ముఖేష్ గౌడ్,మాదవరపు వెంకట రమణ రావు,పచ్చ వెంకటేశ్వర్లు,స్వప్న రాణి, బియ్యాల సతీష్ రావు,మెట్టుపల్లి జయ రామ రావు,వేముల దుర్గా ప్రసాద్,బూర్ల చిరంజీవి, తూటి సరస్వతి,నాగుల రాజన్న,ఎల్కపల్లి పవన్,తదితరులు పాల్గొన్నారు.

## యువత మత్తుకు అలవాటు పడొద్దు

**వాంకిడి ఏప్రిల్ 10,సూర్య మేజర్ న్యూస్** గ్రామీణ యువకులు గంజాయి. డ్రగ్స్, మద్యం వంటి మత్తు పదార్థాలకు అలవాటు పడి జీవితాలు నాశనం చేసుకోవద్దని ఎస్సై ప్రశాంత్ అన్నారు. బుధవారం రాత్రి మండలంలోని బంబార గ్రామంలో ఆసిఫాబాద్ పోలీస్ జాగృతి కళా బృందం వారిచే తృహత్యలు, గంజాయి. డ్రగ్స్, మూఢ నమ్మకాలు, మానసిక రుగ్మతల నిర్మూలన, సోషల్ మీడియా ద్వారా మోసాలు. రోడ్డు ప్రమాదాలు, ఆన్లైన్ బ్యాంకింగ్ మోసాలు, తదితర అంశాలపై కళాజాత నిర్వహించారు. ఆట, పాటలతో గ్రామస్తులకు అవగాహన కల్పించారు. అనంతరం ఎస్సై మాట్లాడుతూ. యువత చదువు, క్రీడలపై దృష్టి సారించి ఉత్తమ భవిష్యత్తుకు కార్యచరణ రూపొందించుకోవాలని సూచించారు. క్షణికావేశాల్లో ఆత్మహత్యలు చేసుకోవడం, అతి వేగంతో రోడ్డు ప్రమాదాలకు గురి కావడంతో కుటుంబాల్లో తీవ్ర శోకం మిగులుతుందని తెలిపారు.



## కొన్ని గంటల్లోనే పునరుద్ధరించిన విద్యుత్ శాఖ

**తలమడుగు ఏప్రిల్ 10 సూర్య మేజర్ న్యూస్:**



గురువారం రోజున సుమారు ఉదయం మూడు గంటల ప్రాంతంలో వీచిన ఈదురు గాలులకు చెట్టు విరిగి 33 కె.వి. అర్లి - టీ ఫీడర్ పై భీంసరి గ్రామ శివారులో గల వ్యవసాయ భూమిలో పడగా రెండు స్తంభాలు ఫీడర్ లైన్ తెగడంతో పాటు ఇన్సులేటర్స్ కూడా ఫెయిల్ అవడం జరిగింది. ఈ ఘటన తెలుసుకున్న వెంట వెంటనే విద్యుత్ సిబ్బంది స్పందించి తెగి పడిన లైన్ కు మరమత్తులు నిర్వహించి ఉదయం వరకు ఆ యొక్క ఫీడర్ మీద గల అన్ని గ్రామాలకు విద్యుత్ సరఫరా పునరుద్ధరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో డిఈ జి.హరికృష్ణ, ఏ ఈ సతీష్ కుమార్ విద్యుత్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## మా భూమి రథయాత్ర ను విజయవంతం చేద్దాం
### ... డి.ఎస్.పి మండల అధ్యక్షులు అగ్గిమల్ల నవీన్

**తలమడుగు ఏప్రిల్ 10 సూర్య మేజర్ న్యూస్:** తెలంగాణ లో బీసీ,ఎస్సి, ఎస్టీ మైనార్టీ,అగ్రవర్ణ పేదల రాజ్య స్థాపనకై డాక్టర్ విశారదన్ మహారాజ్ చేపట్టే 1లక్ష కిలో మీటర్ల మా భూమి రథయాత్ర విజయవంతం చేయాలని ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు అగ్గి మల్ల గణేష్ అన్నారు. బుధవారం తలమడు గు మండలంలోని పలుగ్రామాల్లో పర్యటించారు. అనంతరం మండల కేంద్రంలో కర పాత్రలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏప్రిల్ 14 ఆదిలాబాద్ డైట్ మైదానంలో బహిరంగ సభ ఉంటుంది. బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ అగ్రకులాల పేదలు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. మాట్లాడుతూ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ లో 90 శాతం గల యస్సి బీసీ ఎస్టీ పిడిత ప్రజల రాజ్యాధికారం కోసం ప్రజలను చైతన్య పరుస్తూ తమ సొంత కళ్ల పై తమ రాజ్యం సాదించుకోవడానికే ఈ మా భూమి రథయాత్ర ను డియస్పి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ విశారదన్ ప్రారంభించడం జరుగుతుంది అని జనాభా ప్రతిపదికన న్యాయం చెయ్యకుండా ప్రజలను మోసం చేస్తున్న ఈ పార్టీలను ప్రజల ముందు ఎండగట్టేందుకే ఈ రథయాత్ర అని మహనీయులు కలలు కన్న రాజ్యం సాధించుకొనుటకు అన్ని సబ్బండ వర్గాల ప్రజలు భాగస్వామ్యం అయ్యి కలసి మా భూమి రథయాత్ర విజయవంతం చేద్దాం అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో ధర్మ సమాజ పార్టీ తలమడుగు మండల,ప్రధాన కార్యదర్శి గంగన్న,శివకుమార్,ప్రేమ్ ,గోవర్ధన్,సాయికుమార్,తదితరులు పాల్గొన్నారు.



## పెంచిన గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలి

**ఖానాపూర్ ,సూర్య మేజర్ న్యూస్ :** సిపిఐ ఎమ్మెల్ మాస్ లైన్ పెంచిన వంట గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా గురువారం కేంద్ర ప్రభుత్వ దిష్టి బొమ్మ దగ్ధం చేయాలని ఇచ్చిన పిలుపులో భాగంగా ఖానాపూర్ పట్టణంలోని కొమరం భీం చౌరస్తా వద్ద,



కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా సి పి ఐ ఎమ్మెల్ మాస్ లైన్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి నంది రామయ్య మాట్లాడుతూ, కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం వంట గ్యాస్, దరలను 50 రూపాయలు, డీజిల్ పెట్రోల్ పై 2 రూపాయలు పెంచడం అన్యాయమని, ఇది ప్రజలను లూటీ చేసే చర్యగా బావిస్తున్నామని అన్నారు. ఇప్పటికే జిఎస్టీ పేరుతో ప్రజల జేబులు గుల్ల జేసిన కేంద్ర ప్రభుత్వం, మళ్ళీ దరల పెరుగుదలతో సామాన్యులను ఇబ్బంది పెడుతుందని అన్నారు. నిరుద్యోగం అసంఘటిత రంగం, మధ్యతరగతి రైతాంగాం బీజేపీ విదానాలతో బతుకు భారమై సతమవుతున్నారని అన్నారు. దేశ వనరులను బడా కార్పొరేట్లకు కట్టబెడుతూ, వారికి రాయితీలు బకాయిలు రద్దు చేస్తూ, ప్రజల మీద మాత్రం బారం మోపుతున్నారని, అంతర్జాతీయ మార్కెట్లో బ్యారల్ దర తగ్గుతుంటే మన దేశంలో మాత్రం పెంచడం దుర్మార్గమని, వెంటనే పెంచిన గ్యాస్ డీజిల్ దరలు తగ్గించాలని నంది రామయ్య డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సి పి ఐ ఎమ్మెల్ మాస్ లైన్ మండల నాయకులు కుంచపు ఎల్లయ్య, దాసండ్ల సుధర్శన్ గోరే భాయ్, వర్మ, కృష్ణ, రాజలింగు, రాజేశ్వర్, కమల తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో ఆర్టీసీ కండక్టర్ మృతి

**జన్నారం, ఏప్రిల్ 10, సూర్య మేజర్ న్యూస్ :** జన్నారం మండలం మొర్రిగూడ గ్రామానికి చెందిన భుఖ్య రమేష్ (44) అనే వ్యక్తి గుండెపోటుతో మృతి చెందాడు. ఉట్నూరు ఆర్టీసీ డిపోలో భుక్య రమేష్ కండక్టర్ గా పనిచేస్తున్నారు. బుధవారం రాత్రి విధులను ముగించుకొని ఇంటికి చేరుకున్నారు. గురువారం తెల్లవారుజామున ఛాతిలో నొప్పి వస్తుందని భార్యకు చెప్పడంతో వెంటనే ఆయనను జన్నారంలో గల ప్రైవేట్ ఆసుపత్రికి హుటాహుటిన తరలించారు. అప్పటికే రమేష్ మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. దీంతో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరయ్యారు. రమేష్ మృతి చెందినట్లు తెలుసుకున్న సహచరులు రమేష్ ఇంటికి వచ్చి కన్నీరు పెట్టుకున్నారు.

## గ్యాస్ ధర పెంపు పై సీపీఎం నిరసన.

**మంచిర్యాల టౌన్, ఏప్రిల్ 10,సూర్య మేజర్ న్యూస్:** సీపీఎం రాష్ట్ర కమిటీ,మంచిర్యాల జిల్లా కమిటీ పిలుపులో భాగంగా గురువారం మంచిర్యాల పట్టణంలో సీపీఎం అధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేశారు.ఈ సందర్భంగా దుంపల రంజిత్ కుమార్,దాసరి రాజేశ్వరి మాట్లాడుతూ బీజేపీ,మోడీ ప్రభుత్వం ఈటీవల బడాపెట్టుబడీ దారులకు 16 లక్షల 30 వేల కోట్ల బ్యాంక్ రుణాలను మొండి బాకియల పేరుతో రద్దు చెయ్యడం జరిగింది అని అన్నారు.ఆ డబ్బులను మళ్ళీ బ్యాంక్ లల్లో జమ చేయడం కోసం మధ్యతరగతి,పేదల,చిరు వ్యాపారులపై గ్యాస్ సిలిండర్ ధర పెంచి భారాలు వేయ్యడం జరిగింది అన్నారు.ఇప్పటికే తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్నవారి నడ్డి విరిచే విధంగా గ్యాస్ ధర పెంచి భారాలు వెయ్యడం జరిగింది అన్నారు.పేదలను మరింత పేదలుగా మార్చడం కోసమే బీజేపీ,మోడీ ప్రభుత్వం పని చేస్తుంది.దేశాన్ని అభివృద్ధి చెయ్యడం అంటే అదానీ,అంబానిలకు ప్రజల సంపదను కట్టబెట్టడమే పనిగా జరుగుతుంది.ప్రజలకు అనేక హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన బీజేపీ,మోడీ ప్రభుత్వం ప్రజలపై భారాలు వేసి,ధనవంతులకు రద్దు చేసిన బ్యాంక్ రుణాలను.మళ్ళీ నింపుకోవడం కోసం ఖజానాను నింపుకొవడం కోసం గ్యాస్ సిలిండర్ ధర పెంచడం జరిగింది అన్నారు.పెంచిన ధరను విరమించుకోవాలి అని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో దుంపల రంజిత్ కుమార్ సీ పి ఎం జిల్లా కమిటీ సభ్యులు,దాసరి రాజేశ్వరి,సీ పి ఎం మంచిర్యాల పట్టణ నాయకురాలు,ప్రజలు పాల్గొన్నారు.



## నకిలీ విత్తనాల రవాణా, అమ్మకాలపై, తనిఖీలు,హెచ్చరికలు.

**కాగజ్నగర్ సూర్య మేజర్ న్యూస్**

కాగజ్‌నగర్‌లో గురువారం పలు ట్రాన్స్‌పోర్ట్ ఆఫీసులలో తనిఖీలు చేపట్టిన వ్యవసాయ శాఖ మరియు పోలీసు అధికారులు.నకిలీ పత్తి



విత్తనాలను ట్రాన్స్‌పోర్ట్‌లలో బుక్ చేసుకోవద్దని, ఏవైనా అనుమానాస్పద ప్యాకేజీలు ట్రాన్స్పోర్ట్‌లల్లో వస్తే వెంటనే పోలీసు వారికి కానీ, సంబంధిత అధికారులకు కానీ తెలియజేయాలని కాగజ్ నగర్ టౌన్ సిఐ పల్నాటి రాజేంద్రప్రసాద్ తెలిపారు.అలాగే పట్టణంలోని ఎరువుల మందులు (ఫర్టిలైజర్స్,& పెస్టిసైడ్స్) అమ్మే దుకాణా యజమానులతో సమావేశం నిర్వహించి నకిలీ విత్తనాలను వ్యవసాయానికి సంబంధించిన నకిలీవి ఏవి అమ్మకూడదని అలా అమ్మిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోబడతాయని వ్యవసాయ శాఖ అధికారులు వ్యాపారులను హెచ్చరించారు. ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ ఏడిఏ మనోహర్, ఏవో రామకృష్ణ, కాగజ్నగర్ పట్టణ సీఐ పల్నాటి రాజేంద్రప్రసాద్, మరియు పోలీసు, వ్యవసాయ శాఖ, ట్రాన్స్పోర్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

## బస్తీ చలో గావ్ చలో కార్యక్రమాన్ని నిర్వహించిన బిజెపి నాయకులు

**శ్రీరాంపూర్, ఏప్రిల్ 10, సూర్య మేజర్ న్యూస్:**

బీజేపీ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గురువారం నస్పూర్ పట్టణ అధ్యక్షులు సత్రం రమేష్ ఆధ్వర్యంలో అన్నప్రసాద కటిక దుకాణ్లు, ఆర్కే-6 ఏరియాలో బస్తీ ఛలో/గావ్ ఛలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రఘునాథ్ వెరబెల్లి, ఆకుల అశోక్ వర్ధన్, పిట్టల రవి పాల్గొని ముందుగా 282 బూతులో బీజేపీ పార్టీ జెండా ఆవిష్కరించి అనంతరం స్థానిక ప్రజలను కలిసి సమస్యలు తెలుసుకోవడం జరిగింది. నరేంద్ర మోడీ ఉచితంగా ఇచ్చే రేషన్ బియ్యం ను లబ్ధిదారుల సందర్శించడం జరిగింది. స్థానిక ప్రాథమిక పాఠశాల సందర్శించి అక్కడ వసతులు ఉన్నాయా లేదో తెలుసుకొని విద్యార్థులకు మంచి భోజనము పెడుతున్నార లేదో విద్యార్థులు తెలుసుకోవడం జరిగింది. ప్రజలు సింగరేణి క్వార్టర్లు శిథిలావస్థలో ఉన్నాయని తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొటున్నామని తమ దృష్టికి తీసుకురావడంతో ఈ విషయం పై శ్రీరాంపూర్ సింగరేణి జీఎం కి కలిసి క్వార్టర్లకు వెంటనే మరమ్మతులు చేయించాలని వినతి పత్రం అందజేయడం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం సింగరేణి కార్మికుల కోసం నూతన క్వార్టర్లు నిర్మించాలని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు రిటైర్డ్ కార్మికులకు రెండు గుంటల భూమి అందించాలని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నస్పూర్ పట్టణ సీనియర్, రాష్ట్ర, జిల్లా, పట్టణ ప్రధాన కార్యదర్శిలు, వివిధ మోర్చా నాయకులు, బిజెపి అభిమానులు నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వయోవృద్ధుల సంక్షేమానికై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కమిషనను ఏర్పాటు చేయాలి : మార్త సత్యనారాయణ

**కాగజ్నగర్ , సూర్య మేజర్ న్యూస్**

వయోధికుల సంక్షేమం ,హక్కుల పరిరక్షణ కొరకై ప్రత్యేక కమీషన్ ను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేసి వారి బాగోగులపై సమీక్షలు



నిర్వహించాలనీ, వారి కన్న పిల్లల కు కౌన్సిలింగ్ సెంటర్లు ప్రతి మున్సిపాలిటీ, గ్రామ పంచాయతీలలో ఏర్పాటుచేయాలని, పంచాయతీ సెక్రటరీలకు అవగాహన శిక్షణ ఇప్పించాలని సీనియర్ సిటిజెన్ల రాష్ట్ర కార్యదర్శి మార్త సత్యనారాయణ కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా వయోధికుల సంక్షేమ శాఖాధికారికి ఒక ప్రకటనలో విన్నవించారు, సమాజంలో సీనియర్ సిటిజన్ల పై జరిగే అన్యాయాలను నిరోదించాలని, వయోధికుల పట్ల ప్రేమ ఆప్యాయత పెంపొందించుకోవాల్సిన బాధ్యత కుటుంబ సభ్యుల పైన ఉంటుందని తెలియజేశారు.ప్రతి కుటుంబంలోను వయోధికులు ఉంటారని వారి బాధ్యత మరువరాదని కోరారు, నేటి యువతే రేపటి వృద్ధులని మరువరాదని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి మార్త సత్యనారాయణ తోపాటు జిల్లా నాయకులు యు.నారాయణ, రమణయ్య,ఆకుల నాగేశ్వర్రావు, కోటేశ్వర,చిలుక లక్ష్మీనారాయణ,పుర్క సీతారాం తదితరులు పాల్గొన్నారు.

## కస్తూర్బా పాఠశాలను తనిఖీ చేసిన ఎంఈఓ



**దస్తురాబాద్, ఏప్రిల్ 10 సూర్య మేజర్ న్యూస్:**

మండల కేంద్రంలోని కస్తూర్బా బాలికల పాఠశాలను గురువారం మండల విద్యాధికారి గంగాధర్ తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులు రాస్తున్న పరీక్షలను పరిశీలించి వారి సామర్థ్యాలను,విద్యార్థుల ఆరోగ్య పరిస్థితులను స్పెషల్ ఆఫీసర్ తిరుమల నీ అడిగి తెలుసుకున్నారు.ఇందులో పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

## గుండెపోటుతో కాంట్రాక్ట్ కార్మికుడు మృతి

**శ్రీరాంపూర్, ఏప్రిల్ 10, సూర్య మేజర్ న్యూస్:**

ఎస్ఆర్పి 3 మైన్ మేనేజర్ వద్ద కాంట్రాక్ట్ వెహికల్ డ్రైవర్ గా పనిచేస్తున్న కోటేష్ విధి నిర్వహణలో వాహనం నడుపుతుండగా గుండెపోటు రావడంతో మరణించినాడు. విషయం తెలుసుకున్న ఐఎన్టియుసి శ్రీరాంపూర్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ జెట్టి శంకర్రావు మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి కోటేష్ భౌతిక దేహాన్ని చూసి చింతిస్తూ వారి కుటుంబ సభ్యులను పమర్శించి సానుభూతి తెలియపరచడం జరిగింది. అతనికి వారి కుటుంబ సభ్యులకు పూర్తిగా ఐఎన్టియుసి యూనియన్ అండగా ఉంటుందని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో వారి వెంట కేంద్ర ఉపాధ్యక్షులు గరిగే స్వామి, మైన్ పిట్ సెక్రటరీ రిక్కల గోపాల్ రెడ్డి ఉన్నారు.

## మహిళా రైతు ఉత్పత్తి దారుల సంఘాల ఏర్పాటు- భూసార పరీక్ష ఆవశ్యకతపై అవగాహన

**సోన్, ఏప్రిల్ 10 సూర్య మేజర్ న్యూస్:**

మండలంలోని బొప్పారం గ్రామంలో గురువారం మహిళా రైతు ఉత్పత్తిదారుల సంఘాల ఏర్పాటు కార్యక్రమాన్ని, భూసార పరీక్ష ఆవశ్యకతపై మహిళా రైతులకు అవగాహన కల్పించారు. రైతులు ఆర్థికంగా ఎదగాలి అంటే మహిళా రైతు ఉత్పత్తి దారుల సంఘంలో సభ్యత్వం తీసుకొని గ్రామంలో కనీసం 20 మందికొక సంఘంగా ఏర్పడి



దళారుల మధ్యవర్తిత్వం లేకుండా పంట ఉత్పత్తులను అమ్మడం కొనడం చేయవచ్చుని, ప్రభుత్వం ద్వారా వచ్చు సబ్సిడీలను పొందవచ్చని, వచ్చిన లాభాలు గ్రూప్ సభ్యులు సమానంగా పొందవచ్చుని,అలాగే భూసార పరీక్షలు చేసుకొని మంచి పంట దిగుబడులు పొందాలని అనవసరపు ఖర్చు తగ్గించుకోవాలని వ్యవసాయ విస్తరణాధికారి అశోక్ కుమార్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సోన్ క్లస్టర్ ఏ ఈ ఓ ఉమా మహేశ్వరి , ఏపీ మాస్ ప్రతినిది ఆదిత్య ,మంజులపుర్ మహిళా ఉత్పత్తి దారుల సంఘం అకౌంటంట్ పద్మ , ఐకెపి బాద్యురాలు సరితా, గ్రామస్తులు రైతులు పాల్గొన్నారు.

## రేషన్ పంపిణీలో కేంద్రం కీలకపాత్ర

**జైపూర్ ,ఏప్రిల్ 10, సూర్య మేజర్ న్యూస్**

ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా రేషన్ పంపిణీలో కేంద్ర ప్రభుత్వం కీలకపాత్ర పోషిస్తుందని మండల పరిధిలోని బిజెపి నాయకులు పేర్కొన్నారు. గురువారం బిజెపి మండల అధ్యక్షుడు పార్టీ యువజన నాయకులతో కలిసి వేలాల రేషన్ దుకాణాన్ని సందర్శించి,సన్న బియ్యం పంపిణీని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆహార ధాన్యం సేకరణ, నిల్వ ,రవాణా, రాష్ట్ర ప్రభుత్వాలకు ఆహార ధాన్యాల భారీ కేటాయింపులపై ప్రధానంగా కేంద్రం దృష్టి సాధించిందన్నారు.రాష్ట్రంలో రేషన్ దుకాణాలలో ప్రతి ఒక్కరికి పంపిణీ చేసే ఆరు కిలోల బియ్యం లో 5 కిలోల బియ్యం కేంద్ర ప్రభుత్వం పంపిణీ చేస్తున్నారని తెలిపి, కేవలం ఒక కిలో బియ్యం మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని పేర్కొన్నారు. దీనిని గమనించి,ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి కృతజ్ఞతలు తెలుపుతూ ప్రతి ఒక్క రేషన్ దుకాణాలలో నరేంద్ర మోడీ చిత్రపటాన్ని పెట్టాలని కేంద్ర ప్రభుత్వం సహకారాన్నిప్రజలు గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల బిజెపి నాయకులు వేముల రమేష్ గౌడ్ ,అకుదారి కుమారస్వామి,వేముల తిరుపతి గౌడ్, పెనుకుల శ్రీకాంత్ , రామగిరి రామ్ పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇంటి నిర్మాణాల్లో వేగం పెంచాలి - ఎంపిడివో ప్రవీణ్ కుమార్

**వాంకిడి ఏప్రిల్ 10,సూర్య మేజర్ న్యూస్**

ఇందిరమ్మ ఇల్లు మంజూరైన లబ్ధిదారులు పనుల్లో వేగం పెంచాలని ఎంపిడివో ప్రవీణ్ -కుమార్ అన్నారు. గురువారం మండలంలోని జైత్పూర్ గ్రామంలో కొనసాగుతున్న పనులను ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతు లబ్ధిదారులు త్వరితగతిన పనులు పూర్తి చేయాలని సూచించారు. దీని ద్వారా విడతల వారిగా ప్రభుత్వం నుంచి



డబ్బులు జమా అవుతాయని తెలిపారు. అనంతరం గ్రామంలోని నర్సరిని సందర్శించారు. మొక్కలు ఎండిపోకుండా తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. క్రమం తప్పకుండా నీళ్లు పట్టాలని, ఖాళీ బ్యాగులు లేకుండా చూసుకోవాలని అన్నారు. ఆయన వెంట ఏపివో శ్రావణ్ కుమార్ ఉన్నారు.

## పల్లెర్ల శరత్ కుమార్‌ను సన్మానించిన బెల్లంపల్లి ఏరియా జిఎం విజయ బాస్కర్ రెడ్డి

**రెబ్బెన, ఏప్రిల్ 10, (సూర్య మేజర్ న్యూస్ :**

కేంద్ర పర్యావరణ అటవీ మరియు క్లైమేట్ చేంజ్ మంత్రిత్వ శాఖ



అడ్వైసర్,జాయింట్ సెక్రెటరీ పల్లెర్ల శరత్ కుమార్‌ను బెల్లంపల్లి ఏరియా జిఎం విజయ బాస్కర్ రెడ్డి గురువారం గోలేటిలోని జిఎం కార్యాలయం లో సన్మానించారు. పల్లేర్ల శరత్ కుమార్ గతంలో బెల్లంపల్లి ఏరియా ఎన్విరాన్ మెంట్ అధికారిగా పనిచేసారు. బెల్లంపల్లి ఏరియాలో పనిచేసిన అనుభవాన్ని ఆయన ఏరియా అధికారులకు వివరించారు. ఈ సందర్భంగా ఏరియా అధికారులతో కలిసి జీఎం ఆయనను సతీ సమేతంగా సన్మానించి మొక్కను అందించారు. ఈ కార్యక్రమంలో ఖైరిగూర పిఓ నరేందర్ ఏరియా సెక్యూరిటీ అధికారి ఉమాకాంత్ ,ఎన్విరాన్ మెంట్ అధికారి హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## యుద్ధ ప్రాతిపదికన బ్రిడ్జి నిర్మాణ పనులు పూర్తి చేయాలి - సిపిఎం నాయకులు ముంజం ఆనంద్ కుమార్

**కాగజ్నగర్, సూర్య మజర్ న్యూస్**

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని కాగజ్ నగర్ -వాంకిడి మండలాల మధ్యగల మెట్పల్లి వాగుపై బ్రిడ్జి నిర్మాణాన్ని వెంటనే ప్రారంభించాలని సిపిఎం పార్టీ నాయకులు ముంజం ఆనంద్ కుమార్ డిమాండ్ చేశారు. గురువారం మెట్పల్లి వాగును ముంజం ఆనంద్ కుమార్ సందర్శించారు. బ్రిడ్జి లేకపోవడంతో ప్రజలు నానా అవస్థలు పడుతున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం సుమారు రు.10 కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేసినప్పటికీ సంబంధిత కాంట్రాక్టర్, అధికారులు బ్రిడ్జి నిర్మాణాన్ని ప్రారంభించకపోవడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. బ్రిడ్జి నిర్మాణాన్ని వెంటనే ప్రారంభించబోతే



సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని అధికారులను హెచ్చరించారు. ఈ బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేస్తే కాగజ్ నగర్, వాంకిడి తదితర మండలాల్లోని గ్రామాల ప్రజలకు సౌకర్యం గా ఉంటుందని పేర్కొన్నారు. ఈ నిర్మాణం పూర్తయితే ఆసిఫాబాద్ జిల్లా కేంద్రానికి వెళ్లాల్సిన అవసరం లేకుండా దూరం తగ్గుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు జాడి మల్లన్న దుర్గం రాజ్ కుమార్ పాల్గొన్నారు.

## ఏఐసిడబ్ల్యూఎఫ్ జాతీయ కార్యదర్శి అల్లి రాజేందర్ కు ఘన సన్మానం

**మందమర్రి, ఏప్రిల్ 10, సూర్య మేజర్ న్యూస్.**

ఆల్ ఇండియా కోల్ వర్కర్స్ ఫెడరేషన్ (ఏఐసిడబ్ల్యూఎఫ్) జాతీయ కార్యదర్శిగా (ఆఫీస్ బేరర్) ఎన్నికైన సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) బ్రాంచ్ కార్యదర్శి అల్లి రాజేందర్ ను మందమరి సివిల్ డిపార్ట్మెంట్ సిఐటియు, ఐఎన్టియుసి, సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘంల ఆధ్వర్యంలో శాలువాలు కప్పి జ్ఞాపికను అందజేసి ఘనంగా సన్మానించారు. ఏరియాలోని సింగరేణి సివిల్ విభాగం కార్యాలయంలో గురువారం నిర్వహించిన ఆత్మీయ సన్మాన సభలో ఆయనకు శుభాకాంక్షలు తెలిపి శాలువాతో ఘనంగా సన్మానించి, మిఠాయిలు పంచి పెట్టి, జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ బ్రాంచ్ అధ్యక్షుడు ఎస్ వెంకట స్వామి మాట్లాడుతూ జార?ండ్ రాష్ట్రం రాంచీలో నిర్వహించిన ఏఐసిడబ్ల్యూఎఫ్ 11వ మహాసభలో సింగరేణి నుండి తుమ్మల రాజారెడ్డి జాతీయ ఉపాధ్యక్షుడిగా, జాతీయ కార్యదర్శిగా మంద నరసింహారావులతో పాటు అల్లి రాజేందర్ సైతం జాతీయ కార్యదర్శిగా ఎన్నికయ్యారని తెలిపారు. చిన్న వయస్సులోనే జాతీయ స్థాయిలో ఎన్నిక కావడం



సంతోషకరమని అన్నారు. అల్లి రాజేందర్ ను సన్మానించిన సివిల్ విభాగం కార్మికులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. యూనియన్ సివిల్ విభాగం పిట్ కార్యదర్శి ఏ రాజ్ కుమార్ మాట్లాడుతూ అల్లి రాజేందర్ సమస్యలపై తనకున్న అవగాహన మేరకు అందర్నీ చైతన్య చేయడంలో ఎప్పుడు ముందుంటారని, సమస్యను ఏ విధంగా పరిష్కరించాలో అందరికీ తెలియజేస్తూ, అదే విధంగా ఒక సాధారణ కార్మికుడిగా తన పని తన చేసుకుంటూనే, సమస్యలపై యాజమాన్యంపై పోరాడుతారని తెలిపారు. సిఐటియు యూనియన్ యువతకు ప్రాధాన్య కల్పించడంలో ముందుంటుందని అనేందుకు ఇదే నిదర్శనమని తెలిపారు. అనంతరం ఐఎన్టియుసి సివిల్ విభాగం పిట్ కార్యదర్శి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ తనకు, అల్లి రాజేందర్ కు మంచి అనుబంధం కలదని, యూనియన్ల భేదభావం లేకుండా, ఎవరు ఏది అడిగినా కాదనకుండా సమస్యలు ఎలా పరిష్కరించుకోవాలని అందరికీ తెలియజేస్తాడని తెలిపారు. అందరితో కలిసి ఉంటూ, కార్మిక సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నాడని, రాజేందర్ విధుల్లో చేరినప్పుడు నుండే కష్టపడి పని చేస్తే మనస్తత్వం కలవాడని, ఆయన వ్యక్తిత్వమే నేడు ఆయనకు సిఐటియు యూనియన్ లో తగిన గుర్తింపు వచ్చిందని అభిప్రాయ పడ్డారు. అనంతరం సింగరేణి కాంటాక్ట్ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దూలం శ్రీనివాస్ మాట్లాడుతూ రాజేందర్ తన దగ్గరికి వచ్చే కార్మికులు కాంట్రాక్ట్, పర్మినెంట్ కార్మికులనే తేడా లేకుండా అందరితో ఒకే విధంగా ప్రవర్తిస్తూ, కలిసిమెలిసి ఉంటారన్నారు. ఆయన భవిష్యత్తులోనూ పర్మనెంట్ కార్మికులతో పాటు కాంట్రాక్ట్ కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సివిల్ విభాగం యూనియన్ గౌరవ అధ్యక్షుడు సత్తయ్య, అధ్యక్షులు బి మహేందర్, ఉపాధ్యక్షులు కే శ్రీనివాస్, అసిస్టెంట్ పిట్ కార్యదర్శి బి కుమారస్వామి, ఆర్గనైజర్ రాజశేఖర్ రెడ్డి, ప్రవీణ్, శంకర్, ఐఎన్టియుసి అసిస్టెంట్ పిట్ కార్యదర్శి గట్టు నరసయ్య, కార్మికులు, కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొన్నారు.

## రాజ్యాంగాన్ని రక్షించుకోవడం మన అందరి బాధ్యత మాజీ మున్సిపల్ చైర్మన్ దస్తగిరి.

**కాగజ్నగర్ ,సూర్య మేజర్ న్యూస్**

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ మున్సిపాలిటీ పరిధిలోని 18,20 వార్డుల్లో గురువారం జరిగిన జై బాపు, జై భీమ్, జై సంవిధాన్, కార్రృమంలో భాగంగా మాజీ మున్సిపల్ చైర్మన్ దస్తగీర్ మాట్లాడుతూ దేశంలో అప్రజాస్వామిక నియంతృత్వ పాలన కొనసాగిస్తునటువంటి బీజేపీ పార్టీ విధానాలను ఎండగట్టారు నిండు పార్లమెంట్ సభలో కేంద్ర మంత్రి అమిత్ష బాబాసాహెబ్ అంబేద్కర్ ని అవహేళన చేస్తూ మాట్లాడారు ఈ దేశపు రాజ్యాంగన్ని మర్చాలని పదే పదె ప్రయస్తునటువంటి బీజేపీ. ఆర్ ఎస్ ఎస్ విధానాలను ప్రజలకు తెలియజేయాలని అని అన్నారు బాబా సాహెబ్ అంబేద్కర్ ఇచ్చిన స్వేచ్ఛ సామాజిక సమానత్వాన్ని బిజెపి ప్రభుత్వం నుండి కాపాడాలని ఇచ్చినటు వంటి రాజ్యాంగ పిటికను చదివి ప్రజలతో కార్యకర్తలతో ప్రతిజ్ఞ చేయించారు ఈ కార్యక్రమంలో కాగజ్ నగర్ ,తాజా మాజీ కౌన్సిలర్లు ,షబ్బీర్, ఎల్లేష్, శరత్ ముదిరాజ్, కాగజ్ నగర్ పట్టణ కోఆర్డినేటర్ పొన్న రమేష్,నాయకులు యూసుఫ్ ఖాన్ మొహమ్మద్ హాజీ, మంగలి శ్రీనివాస్, జఫర్, బాబు,కాంగ్రెస్ పార్టీ నాకు ప్రజలు పాల్గొన్నారు.




## విద్యుత్ అంతరాయానికి తక్షణమే స్పందించిన సింగరేణి యాజమాన్యం

**రామకృష్ణాపూర్, ఏప్రిల్ 10, సూర్య మేజర్ న్యూస్.**

మందమర్రి ఏరియాలోని రామకృష్ణాపూర్ పట్టణంలో గల రాజీవ్ చౌక్ ఏరియాలో సింగరేణి విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ గురువారం మధ్యాహ్నం పేలడంతో విద్యానగర్, భగత్ సింగ్ నగర్ ఏరియాలలో గల సింగరేణి క్వార్టర్స్ కు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. తక్షణమే స్పందించిన సింగరేణి యాజమాన్యం నూతన విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ను ఏర్పాటు చేసి కార్మికుల సౌకర్యార్థం నూతన ట్రాన్స్ఫార్మర్ ను వెంటనే అమర్చడంతో



కార్మికులు సింగరేణి యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. సింగరేణి యాజమాన్యం కార్మికుల కొరకు అహర్నిశలు పాటుపడుతుంది అనడంలో ఎలాంటి సందేహం లేదని కార్మికులు వారి కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ట్రాన్స్ఫార్మర్ పునరుద్ధరణలో సింగరేణి ఇంజనీర్ సదానందం, ఎలక్ట్రీషన్లు తిరుమలరావు, ముస్తాఫ్ అలీ, కాంతారావు, సంపత్ తదితర సింగరేణి మజ్దూర్లు పాల్గొన్నారు.

## ఎం ఎల్ ఏ సుడిగాలి పర్యటన

**జైపూర్ ఏప్రిల్ 10,సూర్య మేజర్ న్యూస్ :**

చెన్నూరు నియోజకవర్గం లోని జైపూర్ మండలంలో ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి పర్యటించారు.కుందారం పంచాయతీ ఆవరణలో సి ఎస్ ఆర్ నిధులు సుమారు 15 లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన మహిళా భవన్ ను గురువారం ఎమ్మెల్యే వివేక్ ప్రారంభించారు.అనంతరం స్థానిక గ్రామ స్థాయి కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎడ్ల పందేలను సందర్శించారు.చివరగా అదే గ్రామానికి చెందిన మీనాక్షి గ్రేస్ ఆర్మీ ఉద్యోగి స్వగృహం లో కలిసి మేజర్ గా పదోన్నతి పొందిన సందర్భంగా శాలువాతో సత్కరించి అభినందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వివేక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అన్ని విషయాల్లో మహిళలకు ప్రాధాన్యత ఇవ్వాలని నిర్ణయించినట్లు తెలిపారు.స్థానిక మండల పరిధి గ్రామాల్లోని పొదుపు సంఘాల మహిళల కోసం వడ్డీ లేని రుణాల కింద ఒక కోటీ నలుబైఐదు లక్షల రూపాయలు మంజూరైనట్లు తెలిపారు. ప్రభుత్వం మహిళలను ప్రోత్సహిస్తూ అమలు చేస్తున్న వివిధ పథకాలను మహిళలు వినియోగించుకోవాలని కోరారు.ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలలో 50 శాతం మహిళలకు ప్రాధాన్యత కల్పి స్తున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారని తెలిపారు.గ్రామపంచాయతీలో మహిళల కోసం నిర్మించిన మహిళా భవన్ లను నిరుపయోగంగా తాళాలు బిగించి పెట్టకుండా ,వి ఓ సంఘాల కార్యకలాపాల కోసం ఉపయోగించుకోవాలని చెప్పారు.కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. పతకాల అమలులో ప్రజలు సంయమనం పాటించి ,సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ కిషన్, ఎంపీడీవో గుర్రం సత్యనారాయణ, ఏపిఎం రాజ్ కుమార్, ఐకెపీ సిబ్బంది, స్థానిక గ్రామ మహిళలు, స్థానిక నాయకులతో పాటు,వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## రవీంద్రఖని రైల్వే స్టేషన్లో పిచ్చి మొక్కలు తొలగింపు

**రామకృష్ణాపూర్, ఏప్రిల్ 10, సూర్య మేజర్ న్యూస్.**

భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని రామకృష్ణాపూర్ బిజెపి పార్టీ పట్టణ అధ్యక్షులు ఠాకూర్ ధన్ సింగ్ ఆధ్వర్యంలో ముఖ్య నాయకుల అందరు కలిసి రవీంద్రఖని రైల్వే స్టేషన్లో గురువారం స్వచ్ఛభరత్ కార్యక్రమం చేయడం జరిగింది, ముఖ్య అతిథులుగా జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం అశోక్, పెద్దపల్లి పురుషోత్తం, డివి దీక్షితులు, దుర్గం అశోక్, మాట్లాడుతూ.. భారతీయ జనతా పార్టీ దేశంలోనే అత్యధిక సభ్యత్వం కలిగిన పార్టీ మన భారతీయ జనతా పార్టీ 45వ ఆవిర్భావ దినోత్సవం జరుపుకోవడం సంతోషం అన్నారు అలాగే నరేంద్ర మోడీ చేస్తున్న అభివృద్ధి పనులను తెలియజేశారు. ఒక్క భారతీయ జనతా పార్టీతోనే అసాధ్యం కూడా సుసాధ్యం అవుతుందని వారు అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ గడ్డం సంపత్, కళాధర్ రెడ్డి సంతోష్ రామ్ నాయక్ ఎల్లేష్ మహిళా నాయకురాలు తోట పద్మ జంగం జ్యోతి శెట్టి రమేష్ లక్ష్మణ్ కేదారి మేకల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## మండల అధికారులతో ఆర్డిఓ శ్రీనివాస్ రావుసమీక్ష

**జైపూర్ ఏప్రిల్ 10,సూర్య మేజర్ న్యూస్ :**

జైపూర్ మండల కేంద్రంలోని మండల సమైక్య కార్యాలయంలో వివిధ శాఖల అధికారులు,సిబ్బందిలతో మండల ప్రత్యేక అధికారి (జిల్లా రెవెన్యూ డివిజనల్ అధికారి) శ్రీనివాస్ రావు సమీక్షా సమావేశం నిర్వహించారు.గురువారం ఈ సమావేశంలో పంచాయతి కార్యదర్శులు, ఐకెపి సిబ్బంది,వ్యవసాయ శాఖ అధికారులు, విద్యా శాఖ,ఐటిడీఎస్ సిబ్బంది,ఆరోగ్య శాఖ, ఆర్ డబ్ల్యూ ఎస్ మిషన్ భగీరథ అధికారులు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.ఆర్డిఓ శ్రీనివాస్ రావు మాట్లాడుతూ వేసవిని దృష్టిలో పెట్టుకొని గ్రామాల్లో మంచినీటి సరఫరా అంతరాయం కలగకుండా చూసుకోవాలని,పాఠశాలలను సందర్శించి ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూడాలని, అంగన్వాడి కేంద్రాలలో స్టాక్ రిజిస్టర్స్,పిల్లల హాజరును గమనించాలని పంచాయతి కార్యదర్శులను ఆదేశించారు. ఇతర శాఖల అధికారులను వారి వారి శాఖలో ఎలాంటి సమస్యలు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గుర్రం సత్యనారాయణ, ఎమ్మార్వో వనజా రెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ డిప్యూటీ డి ఈ విద్యాసాగర్, ఏపీవో రాజ్ కుమార్, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

## పని వేళలు మార్చడంలో కాంట్రాక్టు కార్మికుల పట్ల వివక్ష ఎందుకు ? - కొత్తగూడెంలో ఒక విధానం, మందమర్రిలో మరో విధానమా ?- ఎండల తీవ్రత దృష్ట్యా పని వేళలు మార్చి, మజ్జిగ ప్యాకెట్లు, చల్లటి త్రాగునీరు అందించాలి- సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సంఘం సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు దూలం శ్రీనివాస్

**మందమర్రి, ఏప్రిల్ 10, సూర్య మేజర్ న్యూస్.**

జిల్లాలో రోజురోజుకు పెరుగుతున్న ఎండల తీవ్రత, ఉక్కపోత దృష్ట్యా కాంట్రాక్టు కార్మికుల పని వేళలు మార్చడంలో అధికారులు వివక్షను చూపించడం సరికాదని, అలాగే వారికి ఓఆర్ఎస్, మజ్జిగ ప్యాకెట్లు, తాగేందుకు చల్లటి మంచినీళ్లు అందించే విషయంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సంఘం సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు దూలం శ్రీనివాస్ విమర్శించారు. మందమర్రి డివిజన్ పరిధిలో పనిచేస్తున్న సివిక్ కాంట్రాక్టర్ కార్మికుల ముఖ్యుల సమావేశాన్ని



గురువారం రాయమల్లు అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథిగా దూలం శ్రీనివాస్ ఎస్సీ కేఎస్ సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు పాల్గొని మాట్లాడుతూ సివిక్ కాంటాక్ట్ కార్మికులు అధికారుల, పర్మినెంట్ కార్మికుల కాలనీలను నిత్యం శుభ్రం చేయడంలో కీలక పాత్ర వ్యవహరిస్తున్న, ఆ కాంట్రాక్టు కార్మికుల ఆరోగ్యాలను కాపాడడంలో మాత్రం అధికారులు సరైన చర్యలు తీసుకోకపోవడం ఎంతవరకు సబబు. కార్మికులు ఈ ఎండల వల్ల శరీరాలు డిహైడ్రేషన్ బారిన పడుతూ, కండ్లు తిరగడం, వాంతులు చేసుకోవడం లాంటి పరిస్థితులు కూడా కార్మికులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కొత్తగూడెంలో గత మూడు రోజుల నుండి కార్మికుల పని వేళలు మార్చి కాంట్రాక్టు కార్మికులకు ఓఆర్ఎస్, మజ్జిగ ప్యాకెట్లను అందిస్తున్నప్పటికీ మందమర్రి డివిజన్లో మాత్రం అధికారులు అమలు చేయడంలో వివక్షను చూపిస్తున్నారని అన్నారు. అధికారులకు ఇప్పటికే సిఐటియుగా అధికారులకు వినతిపత్రాలు ఇవ్వడం జరిగిందని, కొత్తగూడెంలో అమలు చేసినప్పుడు ఇక్కడి అధికారులు ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. ఏరియాకు ఒకలాగా వ్యవహరించడం సరైన పద్ధతి కాదనీ, వెంటనే అధికారులు స్పందించి సివిక్ ఇతర విభాగాల కాంట్రాక్టు కార్మికుల పని వేళలు మార్చి, కాంట్రాక్టు కార్మికులందరికీ ఓఆర్ఎస్, మజ్జిగ ప్యాకెట్లను, పని స్థలాలలో త్రాగడానికి చల్లని మంచినీటి సౌకర్యాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాయమల్లు ఎస్సీ కేఎస్ సిఐటియు ఫస్ట్ జోన్ ఫిట్ కమిటీ అధ్యక్షులు, రమేష్, సది, అప్పారావు, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత బిసి వారికి క్షమాపణ చెప్పాలి

### - బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కొండిల్ల శ్రీనివాస్

**మందమర్రి, ఏప్రిల్ 10, సూర్య మేజర్ న్యూస్.**

బీసీల హక్కుల కోసం ఎన్నో ఏళ్లుగా ఉద్యమిస్తున్న బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ నాయకత్వంలో ఢిల్లీలో జరిగిన బీసీల పోరు గర్జన సభ విజయాన్ని ఓర్వలేక ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఇటీవల ఓ సమావేశంలో బీసీ లపై చేసిన అనుచిత వ్యాఖ్యలు వెంటనే వెనక్కు తీసుకోవాలని బీసీ సంక్షేమ సంఘం మంచిర్యాల జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కొండిల్ల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పదేండ్లు అధికారంలో ఉండి ఏనాడూ బీసీల కోసం పాటుపడకుండా కనీసం పూలే విగ్రహాన్ని కూడా ఏర్పాటు చేయలేని వాళ్ళు నేడు అధికారం పోగానే బీసీల పట్ల చూపించే కపట ప్రేమను బీసీ సమాజం గమనిస్తుందన్నారు. ఓ వైపు బీసీల హక్కుల కోసం పోరాటం చేస్తున్నామని చెప్పుకుంటేనే మరో వైపు బీసీల కోసం ఏర్పాటు చేసిన సభలను కించపరిచేలా మాట్లాడటం సిగ్గు చేటని ఆయన ధ్వజమెత్తారు. ఎమ్మెల్సీ కవిత ఇప్పటికైనా తన వైఖరిని మార్చుకోవాలని, బీసీ పోరు గర్జన సభ పట్ల చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని వెంటనే బేషరతుగా క్షమాపణ చెప్పాలని, బీసీలపై ప్రేమ ఉంటే బీసీల ఉద్యమానికి మద్దతుగా మీ వైఖరి తెలిపి చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని అన్నారు.



## పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చెయ్యాలి

### - భారత ప్రభుత్వ పర్యావరణ శాస్త్రవేత్త పి శరత్ కుమార్

**మందమర్రి, ఏప్రిల్ 10, సూర్య మేజర్ న్యూస్.**

పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరి కృషి చేయాలని, పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత అని భారత ప్రభుత్వ పర్యావరణ శాస్త్రవేత్త పి శరత్ కుమార్ కోరారు. గురువారం ఏరియాలోని జిఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో పర్యావరణ పరిరక్షణపై నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. పర్యావరణ అవగాహనకు తొలిసారిగా విచ్చేసిన భారత శాస్త్రవేత్తను ఏరియా జనరల్ మేనేజర్ జి దేవేందర్ మొక్కను అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం శాస్త్రవేత్త పి శరత్ కుమార్ మాట్లాడుతూ పర్యావరణం ప్రాముఖ్యత, పర్యావరణ పరిరక్షణకు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి అధికారులకు వివరించారు. ప్రతి ఒక్కరు పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జిఎం విజయ ప్రసాద్, జిఎం కార్యాలయ అన్ని డిపార్ట్మెంట్ల హెచ్ఓడి లు తదితరులు పాల్గొన్నారు.




## సింగరేణి కార్మికులకు నాణ్యమైన పనిముట్లు అందించాలి

### - ఏఐటీయూసి బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర నారాయణ

**మందమర్రి, ఏప్రిల్ 10, సూర్య మేజర్ న్యూస్.**

కేకే 5 గని కార్మికులు నిబద్ధతతో పని చేసి 106 శాతం బొగ్గు ఉత్పత్తి సాధించారని, సింగరేణి యాజమాన్యం వారికి నాణ్యమైన పనిముట్లు అందించాలని, అన్ని సౌకర్యాలు కల్పించాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ డిమాండ్ చేశారు. గురువారం ఏరియాలోని కేకే 5 గనిని సందర్శించి, కార్మికుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ కోల్ కటింగ్ డ్రిల్ రాడ్లు నాసిరకం వస్తున్నాయని, దీంతో డ్రిల్ చేసే సమయంలో ఇబ్బందిగా ఉందని కార్మికులు తెలిపారని, వారికి నాణ్యమైన డ్రిల్ రాడ్లు, బిట్లు అదేవిధంగా చేతి గ్లౌజులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. హెచ్ఎంఎస్ నాయకులు కార్మిక సమస్యలు పట్టించుకోవడం లేదని ఏఐటియుసిపై చేసిన వ్యాఖ్యలు అర్ధరహితమన్నారు. ప్రభుత్వాలకు అమ్ముడుపోయిన వారికి కార్మిక సమస్యలు పట్టింపు లేదని ఎద్దేవా చేశారు. గుర్తింపు సంఘం గెలిచిన అనంతరం 9 నెలల తర్వాత గుర్తింపు పత్రం ఇచ్చారని, గుర్తింపు పత్రం తీసుకున్న నాలుగు నెలల్లోనే రెండు దఫాలుగా డైరెక్టర్ లతో సీఎండీతో చర్చలు జరిపి, డిస్మిస్ కార్మికులకు అవకాశం ఇచ్చిన విధంగా ఒప్పందం చేసుకోవడం జరిగిందన్నారు. అదేవిధంగా ట్రేడ్ మెన్స్ లకు సూటబుల్ జాబ్ ఇప్పించేందుకు ఒప్పందం కుదుర్చుకున్నామని, కార్మికులకు సొంత ఇంటి పథకం కోసం ఒప్పందం, కోలిండియా మాదిరిగా పెర్క్స్ పై ఐటి యాజమాన్య భరించేలా చేసిన ఘనత ఏఐటీయూసీకే దక్కుతుందని అన్నారు. హెచ్ఎంఎస్ నాయకులకు నిజంగా కార్మికులపై చిత్తశుద్ధి ఉంటే కార్మిక సమస్యలపై ఉద్యమాలు, హక్కుల కోసం పోరాటాలు చేయాలని సూచించారు. ఏఐటియుసిని విమర్శిస్తే ఊరుకునేది లేదని, కార్మిక వర్గం తిరుగుబాటు చేసే పరిస్థితి హెచ్ఎంఎస్ తెచ్చుకోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్రాంచ్ ఉపాధ్యక్షుడు భీమనాథుని సుదర్శన్, జాయింట్ కార్యదర్శి కంది శ్రీనివాస్, అసిస్టెంట్ కార్యదర్శి సోమిశెట్టి రాజేష్, వర్క్ ఇన్స్పెక్టర్ విక్రమ్ సింగ్, గని పిట్ కార్యదర్శి గాండ్ల సంపత్ కుమార్, పిట్ కమిటీ సభ్యులు ప్రేమ్ లాల్, మేకల సంతు, ఉదారి శ్రీకాంత్, గుమ్మడి సంపత్, హేమచందు, పంగ చంద్రశేఖర్, తేజ, నక్క స్వర్ణలత, స్రవంతి తదితరులు పాల్గొన్నారు.




## ప్రజా సేవ వెల్ఫేర్ సొసైటీ జిల్లా అధ్యక్షుడిగా నందిపాట రాజు

**మందమర్రి, ఏప్రిల్ 10, సూర్య మేజర్ న్యూస్.**

ప్రజా సేవ వెల్ఫేర్ సొసైటీ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడిగా మందమర్రి పట్టణానికి చెందిన నందిపాట రాజు నియమితులయ్యారు. ఈ మేరకు గురువారం ప్రజా సేవ వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాప అధ్యక్షులుగా నియమిస్తూ షేక్ అజీమోద్దిన్ ఉత్తర్వుల కాపీని రాజుకు అందజేశారు. ఈ సందర్భంగా నందిపాటి రాజు మాట్లాడుతూ సంస్థ సంక్షేమానికి ఎల్లవేళలా కృషి చేస్తూ, ప్రజా సేవలో తరిస్తానని తెలిపారు. తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు సుద్దాల ప్రభుదేవ్, అబిద్, జావిద్,చరణ్, చింటూ, కవి రాజ్ తదితరులు పాల్గొన్నారు.



### గ్రూప్-1 లో మెరిసిన

## దుర్గం క్రాంతి

### - ఫ్రెండ్స్ సేవింగ్ సొసైటీ ఆధ్వర్యంలో ఘన సన్మానం

**మందమర్రి, ఏప్రిల్ 10, సూర్య మేజర్ న్యూస్.**

టీజీపీఎస్సీ ఇటీవల విడుదల చేసిన గ్రూప్-1 ఫలితాల్లో మందమర్రి పట్టణానికి చెందిన దుర్గం రమేష్- సుజాత దంపతుల కుమారుడు దుర్గం క్రాంతి 552.5 ర్యాంకు సాధించి ఉద్యోగం సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఫ్రెండ్స్ సేవింగ్ సొసైటీ ఆధ్వర్యంలో దుర్గం క్రాంతిని ఘనంగా సన్మానించారు. గురువారం ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన సన్మాన సభలో సంస్థ సభ్యులు మాట్లాడుతూ ప్రాథమిక విద్య లో తల్లిదండ్రులు కష్టాలను గుర్తించి ఉన్నత శిఖరాలకు ఎదిగి ఆదర్శపరుదయ్యాడని అభినందించారు. ఉన్నత స్థాయిలో ఉండాలని లక్ష్యం పెట్టుకుని పదో తరగతి లో 9.7 జిపిఎ సాధించి తిరుపతిలో డిప్లమో మైనింగ్ పూర్తిచేసి అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా గోల్డ్ మెడల్, 30 వేల ట్యాబ్ అందుకున్నారని వారు గుర్తు చేశారు. అనంతరం సింగరేణిలో ఓవర్ మెన్ ఉద్యోగం సాధించి ఉద్యోగం చేస్తూనే బీటెక్ పూర్తి చేసి ఎన్నో కష్టాలను భరిస్తూ గ్రూప్-1 ఫలితాల్లో ఉద్యోగం సాధించి అందరికీ ఆదర్శంగా నిలిచాడని ఆన్నారు. తల్లిదండ్రులు కష్టపడి చదివించినందుకు నిష్ఠగా విద్యను అభ్యసించి ఉన్నత స్థాయి ఉద్యోగం సాధించి వారికి బహుమతి అందించాడని వారు హర్షం వ్యక్తం చేశారు. కొడుకు అనేవాడు నీలాగా ఉంటే లోకంలో తల్లిదండ్రులకు మనస్థాపం అనేది ఉండదని, ఏది ఏమైనా కొడుకు అంటే నీ లాగా ఉండాలని అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ సేవింగ్ సొసైటీ సభ్యులు శనిగారపు కుమార్, దుర్గం స్వామి, కాదాసి రవీందర్, కోల రాజేష్, దుర్గం రవి, గొర్ల శ్రీనివాస్, పూసాల సంపత్, కాలని వాసులు తదితరులు పాల్గొన్నారు.





## పాలిటెక్నిక్ 2025 ప్రవేశ పరీక్షకు ఉచిత శిక్షణ

**రెబ్బెన, ఏప్రిల్ 10, సూర్య మేజర్ న్యూస్:**

బెల్లంపల్లి ఏరియా సింగరేణి ఆద్వర్యంలో రెబ్బెన మండలం గోలేటి సింగరేణి ఉన్నత పాఠశాలలో ఈ నెల 11 వ తేదీ నుండి నెల రోజుల పాటు ఉచితంగా పాలిసెట్ ఎంట్రన్స్ కోచింగ్ ఇవ్వనున్నట్లు పాఠశాల కరస్పాండెంట్ రెడ్డిమల్ల తిరుపతి శుక్రవారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఈ ఏడాది పదవ తరగతి పరిక్షలు రాసిన వారు మరియు గత ఏడాది 10 వ తరగతి పూర్తీ అయిన సింగరేణి స్కూల్ లేదా సమీప గ్రామాల విద్యార్థులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. మరిన్ని వివరాలకు పాఠశాల ప్రధానోపాద్యాయుడు ఎం రవితేజ (సెల్-8074231680) ను సంప్రదించాలని అన్నారు.

## అంబేద్కర్ జయంతిలోగా విగ్రహ ఏర్పాటుకు చర్యలు

### - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల,సూర్య మేజర్ న్యూస్ :**

ఈ నెల 14వ తేదీన భారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేసే దిశగా అధికారులు చర్యలు జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఐ.బి. చౌరస్తాలో కొనసాగుతున్న డా. బి. ఆర్. అంబేద్కర్ విగ్రహ ఏర్పాటు పనులను మున్సిపల్ కార్పొరేషన్ డి.ఈ. మధుకర్తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, భారత రాజ్యాంగ నిర్మాత డా. బి. ఆర్. అంబేద్కర్ దేశానికి అందించిన సేవలు మరువలేనివని అన్నారు. ఈ నెల 14వ తేదీన డా? బి. ఆర్. అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకొని జిల్లాలో వేడుకలను ఘనంగా నిర్వహించడం జరుగుతుందని, ఈలోగా విగ్రహ ఏర్పాటు కొరకు చర్యలు తీసుకోవాలని, పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.